ఓటరు నమోదుపై అవగాహన

సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 11: జిల్లాలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 వరకు రోజు వారి స్వీప్ కార్యక్రమాల షెడ్యూలును ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 11 నుంచి 19వరకు జిల్లాలోని పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, గెటేడ్ కమ్యూనిటీలను ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సీఎస్ఆర్ నోడల్ అధికారి, పరిశ్రమలు, కార్మిక శాఖ అధికారులతో కలిసి సందర్శించి, పరిశ్రమల్లో పరిశ్రమల వర్కర్లతో ఓటరు అవగాహన ఫోరం ఏర్పాటు చేసి ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్‌వోలు, మున్సిపల్ కమిషనర్లు గెటేడ్ కమ్యూనిటీలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసి డెంట్‌తో సమావేశాలు నిర్వహించి పట్టణ ప్రాంత ఓటర్లకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఈ నెల 22వరకు ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉన్నదన్నారు.

పార్లమెంట్ ఎన్నికల కోసం ఓటరు నమోదు

జహీరాబాద్, జనవరి 11 : 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరు జాబితలో పేర్లు నమోదు చేసుకోవాలని జహీరాబాద్ ఆర్‌డీవో వెంకారెడ్డి తెలిపారు. గురువారం జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం అర్హులైన వారు బీఎల్‌వో వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కొందరు నియోజకవర్గాల్లో మార్పు కోసం ఫాం నంబర్ 8ని దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతలో జహీరాబా ద్ నియోజకవర్గంలో ఉన్న ఓటర్లు కొందరు పక్కన ఉన్న ఆందోల్ నియోజకవర్గంలో పేరు నమోదు చేసుకోవచ్చాన్నారు.

కొత్త ఓటర్లు ఫాం నంబర్ 6 దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 20, 21న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 18సంవత్సరాలు నిండిన వారు, మార్పు కోసం దరఖాస్తు చేసుకోనే వారు వినియోగించుకోవాలన్నారు. 22 తేదీ వరకు కొత్త ఓటరుకు నమోదు చేసుకోనే అవకాశం ఉందన్నారు. ఓటరు జాబితాలో పేర్లు కోసం బీఎల్‌వోలకు దరఖాస్తు ఫాంలు అందజేయాలన్నారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సతీశ్ ఉన్నారు.

పేర్లను నమోదు చేయించుకోవాలి

న్యాల్‌కల్, జనవరి 11 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 18ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటరు జాబితాలో పేర్లను నమో దు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని మండల తహసీల్ భానుకిరణ్ సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఓటరు జాబితాలో పేర్ల మార్పులు, చేర్పులు, తొలిగింపులకు అవకాశం ఉందన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, రెవె న్యూ ఇన్‌స్పెక్టర్ దుర్గయ్య, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉండాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 11 : శిక్షణ పొందిన డీలర్లు, అధికారులు, రైతులకు అనుసందాన కర్తలుగా ఉండాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని ఇన్‌పుట్ డీలర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డీలర్లు రైతులకు అన్ని విషయాల్లో అండగా ఉండాలని కోరారు. ఎరువులు, విత్తనాలు సకాలంలో రైతులకు అందేలా చూడాలన్నారు. ఏ రకమైన పంట పొలాల్లో ఎలాంటి పంట వేస్తే భాగుంటుందనే విషయాలపై శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించాలన్నారు.

రైతులకు ఎల్లవేళ్లలా అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సూచనలు, సలహాలు అందించాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన డీలర్లకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు, ఓపీడీ రామకృష్ణ, ఏడీఏ పరమేశ్, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిక్షణ పొందిన డీలర్లకు సర్టిఫికేట్లను అందజేస్తున్న అదనపు కలెక్టర్

విద్యార్థి దశలోనే సేవా దృక్పథం అలవర్చుకోవాలి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 11: విద్యార్థి దశలోనే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ ఆదర్శ అధ్యక్షుడు వెంకటేశం విద్యార్థులకు పులుపునిచ్చారు. లయన్స్ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తారా ప్రభుత్వ కళాశాలలో లియో క్లబ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వక్తృత్వ, వ్యాస రచన, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యుడు విజయేందర్‌రెడ్డి సహకారంతో ఎన్ఎస్ఎస్ వంట పాత్రల కోసం రూ.50 వేల విరాళాన్ని కళాశాలకు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాళ్లు ప్రవీణ, డాక్టర్ వెంకటేశం, లయన్స్ క్లబ్ సభ్యులు వివిజయేందర్‌రెడ్డి, రామప్ప, రాములుగౌడ్, మల్లేశం, అనంతరావు కులకర్ణి, హనుమంత్‌గౌడ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏవీ శర్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ సిద్ధులు, డాక్టర్, అభిజిత్, డాక్టర్ పద్మజ, శివదీప్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.



బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో లయన్స్ క్లబ్ సభ్యులు, కళాశాల యాజమాన్యం

పోరాట యోధుడు వడ్డె ఓబన్న

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 11 : వీరోచిత యోధుడు వడ్డె ఓబన్న ఆశయాలను కొనసాగిద్దామని డీఆర్వో నగేశ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వడ్డె ఓబన్న జయంతోత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో జ్యోతి ప్రజ్వలన చేసి, వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులస్తులను, గతంలో మరుగునపడిన చరిత్రకారులను గుర్తించేలా వారిని స్మరించుకునేలా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు. వడ్డేర సంఘం జిల్లా అధ్యక్షుడు లింగయ్య మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు జిల్లా స్థాయిలో కుల సంఘానికి భవనం కావాలని కోరారు. వడ్డెర విద్యార్థులు చదువుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగధీష్, టీజీవో అధ్యక్షుడు వైద్యనాథ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి

జహీరాబాద్, జనవరి 11: మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిఒక్కరూ కాపాడాలని పర్యావరణ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. గురువారం జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. పట్టణంలోని సాయిరామ్‌నగర్, ఖాంజామాల్‌పూర్ గ్రామంలో ఉన్న ఆలయం వద్ద వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డితోపాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న పర్యావరణ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి

ఉపాధి పనుల్లో అవకతవకలు

అందోల్, జనవరి 11: మండలంలో ఉపాధి పనుల్లో పలు అవకతవకలు జరిగినట్లు గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీలో వెల్లడైంది. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గతేడాది రూ. 4,18,53905 కోట్లకు సంబంధించి పనులకు ప్రజాదర్బార్ నిర్వహించారు. సమావేశానికి అడిషనల్ పీడీ వామన్‌రావు హాజరై వివరాలు పరిశీలించారు. ఉపాధి సిబ్బంది టీఏ మొగులయ్య, లక్ష్మారెడ్డి, ప్రశాంత్, త్రిలోక్‌కు షోకాజ్ నోటీసులు అందజేశారు. సమావేశంలో ఎంపీపీ బాలయ్య, ఎంపీవో సౌజన్య పాల్గొన్నారు.

జిన్నారానికి ఇద్దరు వీఆర్‌ఏలను కేటాయించాలి

జిన్నారం, జనవరి 11: జిన్నారం పంచాయతీకి ఇద్దరు వీఆర్‌ఏలను కేటాయించాలని సర్పంచ్ లావణ్యాశ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ అధికారులను కోరారు. గురువారం గ్రామస్తులతో కలిసి ఉప తహసీల్దార్ మల్లికార్జునస్వామికి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బ్రహ్మేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, విట్టల్ రైతులు ఉన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన - తాకట్టు బంగారు ఆభరణాల అస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **22 జనవరి 2024న మ. 12.30గం. నుండి మ. 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సంగారెడ్డి	922060052194659	భూమ పద్మలత	407090	25 అక్టోబర్ 23	112.9	106.9
2	జహీరాబాద్	xxxxxxxxxxx3278	నటికర్ పరుశురాం	86480.57	25 అక్టోబర్ 23	24.2	22

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

కోహీర్ : దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో ముగ్గులు వేస్తున్న బాలికలు

వివేకానంద విద్యాలయంలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

పాఠశాలల్లో ముగ్గుల పోటీలు

కోహీర్, జనవరి11: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పతంగులను ఎగురవేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

మునిపల్లి, జనవరి 11 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించినట్లు ఎంఈవో దశరథ్ తెలిపారు. కార్యక్రమంలో బుధేరా కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటనాయుడు, ఉపాధ్యాయులు రాజేశ్వర్ గౌడ్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు

జిన్నారం, జనవరి 11 : జిన్నారంలోని వివేకానంద విద్యాలయంలో గురువారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కరుణాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో ముగ్గులు, పతంగుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కరుణాసాగర్‌రెడ్డి కలిసి అందజేశారు.

చర్యలు తీసుకోండి

- వెండికోలు చెరువు శిఖం కబ్జా
- తహసీల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు
- అక్రమ నిర్మాణాల కూల్చివేత

చౌటకూర్, జనవరి 11 : మండలంలోని వెండికోలు శివారులో గల కాముని చెరువు శిఖం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ గిరంగారి పల్లవిజయరాంరెడ్డి, గ్రామస్తులు నీరుడి ప్రవీణ్, నందకుమార్ రెవెన్యూ అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. కాముని చెరువు సర్వే నంబర్ 275లో గల సుమారు 40ఎకరాల విస్తీర్ణంలో శిఖం భూమి ఉన్నదని తెలిపారు. వెంకటకిష్టాపూర్ గ్రామానికి చెందిన రుస్తుంపేట రమేశ్ కొన్నేండ్లుగా శిఖం భూమిని కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. గతంలో ఇన్‌చార్జి తహసీల్దార్ కిష్టయ్యకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శిఖం భూమి కబ్జా విషయమై ప్రశ్నించిన వారిపై కుట్ర లు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వెండికోలు కాముని చెరువు శిఖం భూమిని పరిరక్షించాలని గ్రామస్తులు కోరారు.

కిష్టారెడ్డిపేటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

అమీన్‌పూర్, జనవరి 11: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట పంచాయతీలో అక్రమ నిర్మాణాలను పంచాయతీ అధికారులు గురువారం కూల్చివేశారు. అమీన్‌పూర్‌లో కొంతకాలంగా పంచాయతీ పరిధిలో పలువురు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.

అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ అక్రమార్కులు ఆదేశాలను ఖాతరు చేయకపోవడంతో అధికారులు వారికి నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే గురువారం అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఎంపీవో రాజ్‌కుమార్, ఈవో బలరాం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శిఖంలో నిర్మించిన ప్రహరీ కూల్చివేత

హత్నూర, జనవరి 11 : మండలంలోని బోర్పట్ల శివారులోని భీముని చెరువు శిఖం భూమిలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని గురువారం నీటిపారుదలశాఖ అధికారులు కూల్చివేత పనులు చేపట్టారు. భీముని చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ స్థలంలో ప్రహరీ నిర్మాణం పనులు చేపట్టవద్దని భూ యజమానికి ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోకుండా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు చెరువు శిఖంలో నిర్మించిన ప్రహరీ కూల్చివేసే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నీటిపారుదలశాఖ అధికారులు రవికుమార్, భూపుత్ర, ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

హత్నూర : బోర్పట్ల శివారులోని భీముని చెరువు శిఖంలో నిర్మించిన ప్రహరీ కూల్చివేసిన అధికారులు

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హత్నూర, జనవరి 11: హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇగ్నైట్ పోటీల్లో హత్నూర గురుకుల కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ వెంకట వివేకానంద తెలిపారు. ఈ నెల 8 నుంచి 10వరకు మూ డు రోజులపాటు కొనసాగిన పోటీల్లో ఆయా విభాగాల్లో కళాశాలకు చెందిన సాయివివేక్ ప్రథమ, భానుప్రసాద్, బన్నీ మూడో స్థానం లో నిలిచి బహుమతుల తోపాటు నగదు ప్రో త్సాహకాలు అందుకున్నట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.

కబడ్డీ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

బొల్లారం, జనవరి 11 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, పీడీ శశిరేఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 3వ తేదీన జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్‌లో 8వ తరగతి విద్యార్థిని ఖుషీ, ఇంటర్ ద్వితీ య సంవత్సరం విద్యార్థి బిక్కీ అద్భుత ప్రదర్శన కనబర్చినట్లు తెలిపారు. 11నుంచి 14 వరకు సిద్దిపేట పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సామాజిక సేవతోనే మనస్సుకు సంతృప్తి

రామచంద్రాపురం, జనవరి 11 : సామాజిక సేవతోనే మనస్సుకు నిజమైన సంతృప్తి లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గురజాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా ఆర్సీపురం డివిజన్‌లోని సండేమార్కెట్‌లో యశోద దవాఖాన వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించి వైద్యులు మహిళలకు ఉచిత పరీక్షలు చేశారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భరత్‌గౌడ్, సంజీవ్, సోనుగౌడ్, శంకర్‌గౌడ్, రమేశ్, తిలక్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా గోదా రంగనాథస్వామి రథోత్సవం

సంగారెడ్డి, జనవరి 11 : గోదారంగనాథస్వామి రథోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. రథోత్సవం పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి వైకుంఠపురం వరకు సాగింది. రహదారి పొడవునా భక్తులు స్వాగతం పలికారు. భక్తుల కోలాటాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులు గోధారంగనాథస్వామిని దర్శించుకుని తరించారు.

రాయుని చెరువును పరిశీలించిన అధికారులు

జిన్నారం, జనవరి 11 : జిన్నారంలోని రాయుని చెరువును అధికారులు గురువారం పరిశీలించారు. రాయుని చెరువులో నుంచి అటవీ శాఖ అధికారులు కంచెను ఏర్పాటు చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కంచెను తొలిగించాలని మూడేండ్లుగా మత్స్యకారులు, రైతులు అధికారుకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదు. ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ రాయుని చెరువులో కంచెను పరిశీలించి సమగ్ర నివేదికను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీఎఫ్‌వో శ్రీధర్‌రావు, మత్స్య శాఖ జిల్లా అధికారి సతీశ్, ఇరిగేషన్ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి రాయుని చెరువులో కంచెను పరిశీలించారు. జిన్నారం గ్రామస్తులు, మత్స్యకారులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు వివరించారు. మత్స్యకారుల సమస్యలను నమోదు చేసుకున్న అధికారులు నివేదికను తయారు చేసి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్వేయార్ రామభద్ర, మత్స్యకారులు, రైతులు పాల్గొన్నారు.

డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం

రామచంద్రాపురం, జనవరి 11: భారతీనగర్ డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని బీడీఎల్ కాలనీలో రూ.8.80 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం బొంబైకాలనీలో రూ. 1.69కోట్లతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట ఏ ఈ చంద్రశేఖర్, కాలనీ అధ్యక్షుడు పాషా, డైరెక్టర్లు విఠల్‌రెడ్డి, రమేశ్ ఉన్నారు.

బీడీఎల్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

ఉపాధ్యాయురాలికి సన్మానం

మునిపల్లి, జనవరి 11 : మండలంలోని తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలల్లో సైన్స్ టీచర్ సుశీల డిస్టిక్ లెవల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో టీచర్ ఎగ్జిబిట్‌లో ద్వితీయ బహుమతి అందుకోవడం సంతోషంగా ఉందని టీపీటీఎఫ్ సంఘం సభ్యులు తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో టీచర్ ఎగ్జిబిట్‌లో ద్వితీయ బహుమతి అందుకున్న టీచర్‌ను గురువారం సన్మానించారు.

ఉత్తమ ఫలితాల దిక్సూచి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 11 : ప్రభు త్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలుగు ఫోరం ఆధ్వర్యంలో రూ పొందించిన పదో తరగతి ఉత్తమ ఫలితాలకు దిక్సూచిని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. తెలుగు ఫోరం కన్వీనర్ డాక్టర్ పూర్ణాకృష్ణ, ఫోరం సభ్యులతో కలిసి బుధవారం సాయంత్రం సెయింట్ ఆంథోనీస్ పాఠశాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉండే విధంగా ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దడంపై ఫోరం సభ్యులను అభినందించారు.

ఆలయంలో రుద్రహోమం

గుమ్మడిదల, జనవరి 11 : మార్గశిర మా సం అమవాస్యను పుస్కరించుకుని బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో రుద్రహోమం నిర్వహించారు. వీరన్నగూడెంలోని వీరభద్రస్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలతోపాటు రుద్రహోమం చేపట్టారు. జూనియర్ అసిస్టెంట్ సోమయ్య పర్యవేక్షణలో రుద్రహోమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

పరిహారం చెల్లించాలి

కోహీర్, జనవరి 11 : కష్టపడి పడించిన కంది పంట ప్రమాదవశాత్తు కాలిపోయిందని వెంకటాపూర్ రైతు ఉప్పరి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశాడు. గురువారం పంట నష్ట పరిహారం చెల్లించాలని తహసీల్దార్ శాంతకుమారికి వినతిపత్రం అందజేశాడు. నాలుగెకరాల్లో రూ.40వేల వరకు ఖర్చు చేసి కంది పంటను పండించినట్లు వివరించాడు. గుర్తుతెలియని వ్యక్తులు వేసిన నిప్పు తన పంటకు అంటుకోవడంతో పూర్తిగా కాలిపోయిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

చెత్త పారబోతపై జరిమానా

బొల్లారం, జనవరి 11 : ఎక్కడపడితే అక్కడ చెత్త పారవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో చెత్త పారబోస్తున్నట్లు తెలుసుకున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కమిష